

శ్రీరస్తు.

శ్రీగురుభ్యోనమః

ఆత్మలింగశతకము

శ్రీపరశివనీదు శృంగారతత్వంబు
నీమహీతలంబు నెచ్చగాను
నేను జెప్పఁబూన నేర్చితినీకృప
నఖిలజీవసంగ యాత్మలింగ ౧

నీతిభక్తియోగ నిజమెల్లగురుమూర్తి
చెప్పిశతకమిట్లు జేసినాఁడు
వందుదీనిఁజూడ రక్తిగామీరెల్ల
నఖిలజీవసంగ యాత్మలింగ. ౨

శంక బట్టకండి శాస్త్రజ్ఞుడనఁగాను
వంక లెంచకండి వైరముసను
మనసునిల్పిదీని మర్మంబు దెలియండి
అఖిలజీవసంగ యాత్మలింగ.

[illegible]తురత్న్య [illegible]మల నైనను
ధరణి జనులకున్న ధర్మమదియు
అందుకొరకు నేను యాదినే జెప్పితి॥ స॥ ౪

నాకుభయ్యములేదు, నన్ను మీ రేమన్న
నన్నవారు నాకు నాత్మప్రియులు
ఉన్నదున్నయట్లు లూహించి జెప్పెద। య॥ ౫

వరస బెట్టి నేను నసోంతు పద్యాలు
సరసులైతె దీని జస్కగాను
గన్నవారికెల్ల గల్గును సౌఖ్యంబు। ఆ॥ ౬

మొదట జగములేక మూడు రేకుల చెట్టు
పుదను కొమ్మలైదు తూగులాడి
కొమ్మకొమ్మలందు కోటి కాయలుంగాచె। గ॥ ౭

ఏమి చిత్రమదియు నెట్లు సృజించెనో
విత్తమొకటిలేదు ఫలము లేదు
వేరు లేదుజూడ వేత్తలకీజాడ। ల॥ ౮

ప్రణవమందు నైదు ప్రాణాల బెట్టి
జపములాడ నవ్య [illegible]తనమునను.

ఆదియుజీవయాయ మాపైదిశివమాయ। స॥ ౯
మాయ దెలియరాదు మాయమూలము లేదు
మాయవాయురూప మాయెమమత
మమతోడబుట్టు మహాదహంకారంబు ।ఆ॥ ౧౦
ఐదులై దులిరువదైదైన మాయకు
దొరతనంబువచ్చె దురితమెచ్చె
భ్రాంతియంతయాయె బ్రహ్మాండ మెంతాయె।స॥ ౧౧
వాహ్యాదానిశక్తి వస్త్రాదుగిరియును
విస్తరించి బ్రహ్మవిష్ణుశివుల
బట్టిభ్రాంతిబెట్టిబలమెల్లదిగమ్రింగె।స॥ ౧౨
బలముదప్పినట్టి బ్రహ్మాదిమూర్తులు
కలనుజెందిలేచి కల్వరించి
సృష్టిరూపుదాల్చె చింతించిచింతించి ।ఆ॥ ౧౩
పంచవన్నెలైన పంజరంబిది యహహా
[illegible]ంచిచిలుక యిందుమటుమదిర్చి
ప[illegible]మనయ్య మాణిక్యములమూల।ఆ॥ ౧౪
[illegible] చిత్రి[illegible]

కలుషములోనుపలుకు పదిలపఱచి
వలపుబుట్టినట్లు వచియించుచున్నది। యా॥ ౧
వలపుజెందిరయ్య వనితలు మగవారు
పరమచిలుక కోఱకు పరుగులెత్తి
పట్టలేకతుదకు భ్రాంతులపాలైరి। యా॥ ౧
పట్టతరముగాదు పాతాళముననంటి
బ్రహ్మపట్టమునకు బారుచుండు
భ్రమలువిడచిదాని ప్రాప్తినిగనవలె। న॥ ౧
సాధ్యపడదుమెంత సామంతుడైనను
సత్యశాంతసమర సాత్మ్యుడైతే
మోహమొందునయ్య మోక్షకాంతామణి। యా॥ ౧౮
శాంతమతినిబూని చాదస్తములుమాని
చింతదీరగురుని సేవజేసి
పరితగించిముక్తి పణతినిగనవలె। న॥ ౧౯
ముక్తికాంతిమెంత మూర్ఖురాలోగాని
చిక్కుబెట్టునట్టి సిద్ధునైన
చిక్కదయ్యయల్ప చీకాకుమతులకు।న॥ ౨౦

తామసంబువిడక తత్వంబుగనరాదు
రాజసంబువిడక రాదుముక్తి
సాత్వికంబు మోక్షసాధనమైయుండు। న॥ ౧౧
మనసుజాతివిడచి మమకారమణచక
మునులుకొందరు భ్రమమునిఁగినారు
నరుడుస్థిరముగనుట నమ్మరాదామాట। న॥ ౧౨
మొదట మనసు జయము ముఖ్యయోగంబని
తెలియలేకధరను దిరిగనేని
కుదరకక్కసించి కుక్కలాగుచెడుచు। న॥ ౧౩
కుక్కవంటిమనసు కుమురుగా జేసియు
నిటలమధ్యదృష్టినిలిపెనేని
పటుతరైక్య బ్రహ్మభావంబుగల్గును। అ॥ ౧౪
స్వస్వాత్మయందునధికవిశ్రాంతియు
గల్గిచంచలంబు గట్టిపోయి
గాలిలేనిదివ్వెగతిగాప్రకాశించు। వ॥ ౧౫
శ్వాసనిల్పకున్న సుఖమొందఁగనరాదు
ధ్యాసనిల్పకున్న మమతవిడదు

చూపుమనసునంటి చూడర సుజ్ఞాని। యు॥ ౨౬
రెండుగిరులమధ్య రేవతియగుచుక్క
చుక్కనడుమనుండు సుధపురంబు
పురమునంటిచూడు పురహరుడచటనుండు। న॥ ౨౭
మనసునిల్పియముని మర్మంబు దెలిసితే
తనపురాకృతంబు దెప్పిపోవు
పరమయోగమునకు బాటయుగల్గించు। న॥ ౨౮
మండలములమూడు మధ్యనుషోడశ
కళనుపూర్ణచంద్ర కాంతియుండు
కాంతియందు మనసు కరిగినయోగంబు। ఆ॥ ౨౯
మూడుయేర్లుపొంగి ముల్లోకములుగ్రుంగ
ముంచివేయునట్టి మూలమేదొ
గాంచలేనియోగి ఘనుడెట్టులాయెరా। ఆ॥ ౩౦
మాటలుబహునేర్చి మర్మజ్ఞుడను గాంచి
పోరిపోను భేదవాదమాడి
కరినిగాంచికుక్క కఱవఁబోవుచందంబు।ఆ॥ ౩౧
మాటలాడినట్లు మఱి వేదసిద్ధాంత

ఆత్మలింగ శతకము.

మార్గమందు మనసు మనుపలేని
మాటకుమ్మరింటమునిసుండ చందంబు| ఆ|| ౩౨
ధారణాదియోగి దానెఱింగినయోగి.
మేరువంపు జేరి మేను మఱచి
తానుతాన యుండి తలపేమిలేకుండు| స|| ౩౩
అట్టియోగి మిగుల నవనిజనించడు
బట్టబయలుతనకు పట్టణంబయి
కొలనువిడచిహంసగోత్రికి జేసినా| ఆ|| ౩౪
వేల్పులెందుకయ్య వేసంబులెందుకు
సాధనంబులేని చదువులెల్ల
శ్వేతమిడక మనసు బేజారియైయుండు| స|| ౩౫
తోలుకొండడీని తొమ్మిదివందలు
గండ్రపులులుచుట్టు గాచియుండు
కొండశిఖరమందుకోమలియుకతుండు| స|| ౩౬
కామరూపిదాని కామించిజనులెల్ల
కొండకొచ్చిపులుల కొఱతబడిరి
తిరుగడె దెబ్బలుల దప్పించికొందెక్కను| ఆ|| ౩౭

ఘంటనాగస్వరము జాడదెలిసూదితె
పుట్టలోనయున్న భుజగమపుడు
పట్టుబడునుమంచి పరమయోగ్గితేను। య॥ ౩౭
ఘంటనాదహ్లాదయు గగనంబుపై మోగు
గగనమున్నచోటుగానరాదు
పరమగురునికరుణ బడయని నరులకు। న॥ ౩౮
చెవులుమూసుకున్న చతురతలవిగావు
మాంసపిండ తనువు మరచినట్లు
ప్రణవమంత్రసిద్ధి ప్రాప్తినిగనవలె। న॥ ౪౦
నల్లతామరాకు నవమరంధ్రములోన
కుండలనిడిపాము గుర్రుబెట్టి
తెంచుపిల్లలిని రేయిబగలటచెను। న॥ ౪౧
అట్టిరోదనంబు యఖిల వేదార్థంబు
సకలమునులు సూక్తులు సన్నుతంబు,
నిరతమైన యోగ నిష్టయారంబకు। న॥ ౪౨
సాంఖ్యయోగ మెఱిగి సకలేంద్రియంబులు
సంచరింపుచున్న సంజ్ఞగాంచి

పంచియొంచిన్నైన పరమా... ...నవలె॥స॥ ౪౩
పంచతత్వములను పంచీ
మంచియతులమన్న వ...
కంచమందుగజము గ్రు... ...పం ।బ॥ ౪౪
మాకుదెలిసినంత మర్మంబుఘన... ...ను
మఱియులేదటంచు మా... ...లెల్ల
వరరిలో...నునొకరు నా...ంచు...న్నారు ।అ। ౪౫
తెలిసినామటంచు తేటగాబల్కి...
తేమిదెలసివారుయొందుకొ... ...
తర్కవాదమునకొ ధరకీర్తికై కోసమె ।... ౪౬
తనదునెత్తిమీద దన్నె మకర్మంబు
వెడలుటకునుగురుని వెదకివెదకి
పూజజేయముక్తి బొందుటకొరకయా। య॥ ౪౭
అందుకొ... ...గాని యాత్మజ్ఞానంబులు
నాటగాదుబొమ్మ లాటగాదు
నాటమెఱిగిమాయ మాతనుదాటుము।య॥ ౪౮
అంతరాత్మనెఱిగి యానందమొందక

భ్రాంతిదయ్యములచే పట్టఁబడిన
చింతదీరదయ్య చీకాకువిడదయ్య |య॥ ౪౯
బాహ్యదృష్టివిడచి బైలందులక్షించి
లక్ష్యమందుమూఁడు లక్షణములు
తెలిసినట్టివాఁడు దేవుఁడనంబడు ॥న॥ ౫౦
విషయగుణములెల్ల విడువనినరులకు
విశదపడదు మోక్ష విమలదృష్టి
విషయగుణములందువిషమున్నగోయన్న |న॥ ౫౧
విషయభ్రమలుగెలచి విజ్ఞానమును దెలిసి
[illegible]సిపదార్థమెఱిఁగి యాత్మఁగలసి
[illegible]నవెనుక భయమేమియున్నది| యు| ౫౨
పంచ[illegible]గులున్న పాపమధ్యంబున
మించిబ్రహ్మకళయు మెఱయుచుండు
గాంచిదానియందు గలసినశివయోగి |య॥ ౫౩
దినమునిర్వికల్ప దిట్టసమాధిచే
తెనదుపూర్వకర్మదలగిపోవు
గాని వేఱువిధము గనరాదు మోక్షంబు| న॥ ౫౪

సరుడుగురుని జేరి నాలుగు సేతలు
జేసి నేని నిజము జెప్పనయ్య
జెప్పఁగా నెమాయ చప్పుడు చల్లారు। నా॥ ౨౨
ఏమి జేసి తేమి యేకాగ్రచిత్తంబు
జేసి నేని తనకు జెల్లునయ్య
జెల్లునను మదిస్థి చెందవృత్తి జేయువా। ఆ॥ ౨౩
బాహ్యబ్రహ్మవిష్ణు డానందరూపుండు
అతని కేమి బాధ యాత్మబోధ
సకలభాగాలసాక్షి సమపన్న యుండుసు। ఆ॥ ౨౪
కేశనీప్రధాన చు నిర్గుణుండైనాడు
నావమందు బ్రహ్మ భావ మెఱిఁగి
సావధానమతి నిజక్రియగావించు। నా॥ ౨౫
మంత్రసిద్ధుఁడతని మహాగణంబు మార్గణంబు
పగతియందు నతని జన్మజస్త్ర
అతని వెంటదిరుగు నమితదేవగణాబు। ఆ॥ ౨౬
అతనిదర్శనమున నడవిగోచరకు
పాపమెల్లఁబాసి పరమగతికి

శ్రోత వెదకుటకును దోచును మనసందు। న॥ ౬౦

సజ్జనులనుగాంచి స్వాష్టాంగపడలేక
మ్రొగ్గి తగ్గి కోడి మునిగినట్లు
ఉగ్గగ్గవేత్తగాబుబ్రాజూడు। న॥ ౬౧

వద్దువద్దుయికను వస్త్రాదులౌవనములు
ప్రొద్దుబోయెజగతి ప్రొంతిపూంచె
ప్రొద్దిగడయుదీని గుర్తెరుంగనైదిపోను। న ౬౨

పర్వతంబుకంటె భాగమైనగుణము
శుభకరంబు మోక్షశోభితంబు
గురుభక్తిలేని కుచితులకెల్లను। న॥ ౬౩

అల్పసంశయంబు లర్థవిరోధముల్
తనకులేని తత్వధర్మములను
చూచిప్రశ్నజేయు కుమతులు ధరలోను।న॥ ౬౪

అట్టిప్రశ్నములకు నాయీశ్వరుండైన
చెప్పకూరకుంటె చపలులెల్ల
చప్పగానుజూచి చప్పట్లుజరుతురు। న॥ ౬౫

దాసులకికమాయె దండములెందాక

దాసుల కుపదేశ కాలమాయె
యేమిచెప్పవలెను ఈశ్వరతత్వంబు॥ న॥ ౬౬
ఎత్నగనుఅయ్యంపు రాజహంసున్నట్లు
తత్వవేత్త యొప్పతలపులేక
నిత్యముక్తరీతి నిజసమాధినియుండు॥ న॥ ౬౭
మాటలధికమాడు మానికి మదిపుండు
కోటచెడినరాజు కోతిపుండు
పేదవానిబ్రతుకు పెక్కువిధములవుండు॥ అ॥ ౬౮
గురువులందు మఱి చిగుణవంతులందును
కోరచూపుమనసు కోపరూపు
చపలుడిట్టులుండు చిరవానరముగతి॥ న॥ ౬౯
మంచివారులేరు మహిస్థలంబున
మనసువలదు దుష్ట మతుల చెల్మి
మంచికోఱకునీదు మానసంబుబూనుము॥ య॥ ౭౦
మౌనమనుచు భ్రమసి మాటలుమానిన
మౌనమదియు గాదు మాయవిడదు
మనసుకల్మషంబు మానినమౌనంబు॥ య॥ ౭౧

కాయసిద్ధిగోరి గహనంబులను జేరి
వాయుభక్షణమున వనరెనేని
మాయలేన వృతుడతఁడు మంటిపాలైపోను । ఆ॥ ౨౨

యోగములకు రాజయోగంబుమెఱి హెచ్చు
మంత్రములను ప్రణవమంత్రమెచ్చు
పంచముద్రలందు పరమశాంభవి హెచ్చు। ఆ॥ ౨౩

రాజయోగ మోక్ష రాజ్యాభిషిక్తుఁడై
తనదుగృహముననున్న ధర్మమెల్ల
పాలనంబుజేసి పరవశుఁడైయుండు। ఆ॥ ౨౪

బంటులింద్రియములు పనులెల్ల జేయంగ
మనసుమంత్రిగాను మసలుచుండు
తన్నుతానగన్న తత్వంబుతఁ డెప్పు। ఆ। ౨౫

పంచవింశకుండు పాపపుణ్యంబు
సంచితాగమాది సకలకర్మ
కోలుడఁగుచుదిరుఁగు లోవెలిగుజీవప్పె। ఆ॥ ౨౬

విత్తుచేత చెట్టు వెలసినరీతిగా
కర్మచేతజన్మ గల్గుచుండు

కర్మభ్రాంతి విడకు కలియుగాత్ములెల్ల॥ స॥ ౨౭
సకల సంకటంబు సంసారసంకుల
జంకి డొంక వంక రంకు బొంకు
చాలునయ్య దీని చెప్పకే చెప్పను॥ స॥ ౨౮
త్రిగుణరూపమాయె త్రిపురంబులెల్లను
త్రిగుణమంచు జగము తిరుగుచుండు
త్రిగుణ మిడిచి ముక్తి తెరవును గనవలె॥ స॥ ౨౯
నాల్గువిధములుగను నాలోకందరికిని
బోధ జేసినట్లు బుధజనములు
శాస్త్రరీతిగాను చాటిరి వినరేమి॥ య॥ ౩౦
మూడు తనువులకును మూడవస్థలకును
ముఖ్యమైన సాక్షి మూలమేదొ
గానలేని యోగి ఘనుడెట్లులాయెరా॥ య॥ ౩౧
అట్టిబ్రహ్మపదము పట్టుగా గన్నట్టి
పరమయోగిచరిత భావనెల్ల
సరులశక్యమగునె పఠించిబాడంగ॥ య॥ ౩౨
బాలమత్తరీతిబలుపిశాచము భాతి

భావమందు భేద భాస మిడిచి
దిరుగుచుందురయ్య గురువులు ధరలోన| స|| ౭౩
ఘటజలంబులందు గగనచాయున్నట్లు
కుటిలజగముతోడ గూడియున్న
అతివిలక్షణార్థ సిద్ధినిజరించును| స|| ౭౪
ధ్వంసకవులుధరను దండెత్తియున్నారు
బుధులపైనియుద్ధబుద్ధిబూని
ఓర్వలేని భేద వాదయుద్ధమునకు| ఆ|| ౭౫
భూసమాధికొఱకు భువిలోను జనులెల్ల
బుద్ధియందు నాశ బూనినారు
బుధులకికను దిక్కు బుట్టదుగా బోలు| యా|| ౭౬
తగదు భూసమాధి తత్త్వజ్ఞానములేని
నరులుకో రెనేని నరకమగును
బుధుల కొరకు నదియు పూజిత గలిగుండ| స|| ౭౭
ఆత్మజ్ఞానమనెడి యగ్ని చేగాలిన
తత్త్వవేత్త తనువు తప్పకుండ
భూసమాధి జేసి పూజింప వలెనదుల్| స|| ౭౮

నిద్రమానివేసి నే నిక్కూర్చుండిన
భద్రముగ మూఢ బద్ధజనులు
నిద్రలోను యోగనిద్రను గనలేక॥ యు॥ ౨౯
ఉద్రమాః రాదు నిద్రపూనగ రాదు
నిద్రలోన యోగ నిద్ర దెలిసి
ముద్రలోను బ్రహ్మమూర్తిని చూడరా॥ యు॥ ౩౦
యోగముద్రగన్న యోగీంద్రు డెటుగాంఛ
నిద్రనున్న నేను నిశ్చలుండు
నిద్రగాదు ఇది యు నిర్వికల్పసమాధి॥ యు॥ ౩౧
మాయమబ్బుబ్రద్దలై పోయె దీక బైపోయె
చీకటంతుజగము చిక్కిపోయె
యేమిటో వచ్చెనొ యొకకుమరుపోయె॥ స॥ ౩౨
తాడుభుజగభ్రాంతి దారుచోరభ్రాంతి
గగనమందుకుసుమ గట్టిభ్రాంతి
గలిగినట్లుజగము గలుగుచుతొలగును॥ స॥ ౩౩
పట్టిసంశయంబువచ్చిందివచ్చింది
[illegible] కొదటలేని మూర్ఖచేతనము

భావమందు భేద భావ మిడిచి
తిరుగుచుందురయ్య గురువులు ధరలోన॥ న॥ ౮౩
ఘటజలంబులందు గగనచాయున్నట్లు
కుటిలజగముతోడ గూడియున్న
అతివిలక్షణార్థ స్థితినిజరించును॥ న॥ ౮౦
ధ్వంసకవులుధరను దండెత్తియున్నారు
బుధులపైనియుద్ధబుద్ధిబూని
ఓర్వలేని భేద వాదయుద్ధమునకు॥ న॥ ౮౫
భూసమాధికొఱకు భువిలోను జనులెల్ల
బుద్ధియందు నాశ బూనినారు
బుధులకికను దిక్కు బుట్టదుగాబోలు॥ న॥ ౮౬
తగదు భూసమాధి తత్వజ్ఞానములేని
నరులుకోరెనేని నరకమగును
బుధుల కొరకు నదియు పూజిత గలిగుంటె॥ న॥ ౮౭
ఆత్మజ్ఞానమునెడి యగ్నిచేగాలిన
తత్వవేత్త తనువు తప్పకుండ
భూసమాధి జేసి పూజింప వలెనదుల్॥ న॥ ౮౮

నిద్రమాని వేసి నెగడికూర్చుండిన
భద్రమనిరి మూఢ భక్తజనులు
నిద్రలోను యోగనిద్రను గనలేక। య॥ ౮౯

నిద్రమానరాదు నిద్రపూనగరాదు
నిద్రలోను యోగనిద్ర దెలిసి
ముద్రలోను బ్రహ్మమూర్తిని చూడరా॥ య॥ ౯౦

యోగముద్రగన్న యోగీంద్రుడతిగాఢ
నిద్రనున్న నేమి నిశ్చలుండు
నిద్రగాదుయిదియు నిర్వికల్పసమాధి। య॥ ౯౧

మాయమబ్బు గ్రమ్మ మైచీకటైపోయె
చీకటందుజగము జిక్కిపోయె
యేమితోచదాయె యెఱుకకుమరుపాయె। వే॥ ౯౨

తాడుభుజగభ్రాంతి దారుచోరభ్రాంతి
గగనమందుకుసుమ గట్టిభ్రాంతి
గలిగినట్లుజగము గలుగుచుతోలగును। వే॥ ౯౩

పట్టసంశయంబువచ్చిందివచ్చింది
మొట్టమొదట లేని మూర్ఖతనము

పట్టిచూడఁబోతె పసలేకపోయెరా| య|| ౯౪
స్థాయయెఱుకబట్టిమర్దించలేనట్టి
స్థానవులకుయోగ మార్గములను
జెప్పినాను యిందుచిత్రంబుగాముందు య|| ౯౫
చిత్తశుద్ధిలేనిచీకాకుమతులకు
భక్తియోగజ్ఞాన భావమెల్ల
జెప్పవలెనుయిట్లు జెప్పకతీరదు| య|| ౯౬
రాతినేలచెట్టురసహీనమైనట్లు
కఠినచిత్తమందుకారులకును
యచలబోధకగదు యార్యులుజెప్పరు| య| ౯౭
పుచ్చువిత్తనంబు భూమిలో వేశినా
జచ్చుగాని మొలక సాగదెందు
కుచ్చితాత్ములకును కుదరదుతత్వంబు| య|| ౯౮
నిజముజెప్పనేని నిష్ఠూరమొచ్చును
చెప్పరాదునిజము జగతినొట్టు
అధిక పరమరహస్య మచలసిద్ధాంతంబు| స|| ౯౯
అచలమంటె కొందరతికోపగింతురు

అంధుపరమునందు యుండలేక
అంధకారంబునందు రాత్మ్మలై యుందురు। య॥ ౧౦౦
సాధనంబుచేతసాధ్యంబుగాదిది
పట్ట్రతరముగాని గట్టుబడులు
పట్టిన మటంచు గెలిచెరికొందరు। య॥ ౧౦౧
నామరూపులేదు నానార్థములుగాదు
కామలోభ మోహ కాంక్షగాదు
పంచకళలుగాదు పంచాక్షరియుగాదు। య॥ ౧౦౨
ఆదిలేదుదాని కాధార మెవ్వరో
నడుమలేదు దానినామమేమొ
తుదయుమొదలులేదు తుర్యంబుతాగాదు॥ య। ౧౦౩
గాఢనిద్రగాదు ఘనజ్ఞప్తియునుగాదు
ప్రాకుకొనుటగాదు ప్రాహంగాదు
పగలురేయిగాదు పరమాత్మరూపంబు। య॥ ౧౦౪
అదివిరాట్టుగాదు యానందమునుగాదు
యాత్మగాదు యంతరాత్మగాదు
చింతనొందబోదు చిత్కళత్వముగాదు। య॥ ౧౦౫

శృతులు మూర్ఛనాం కె చింతించి చింతించి,
వెతలు జెందిరయ్య వేల్పులెల్ల
ఘన సనాతనాత్మ గానంగలేకను। వ॥ ౧౦౬
తనువునందుపంచ తన్మాత్రలున్నట్టి
తలపులేదు సాక్షి తానుగాదు
తన్ను తానుగనదు తానేదిగనబోను। యు॥ ౧౦౭
మూర్ఛనాందబోదు మూఢు[illegible]లకందదు
సాధనంబు కష్ట సాధనంబు,
పట్టువిడువులేని పరిపూర్ణ యోగంబు। యు ౧౦౮
విష్ణుశివుడుగాదు వీరవైష్ణవుగాదు
బ్రహ్మనిష్ఠగాదు భక్తిగాదు
ప్రాణరూపుగాదు ప్రజ్ఞానమదిగాదు। యు॥ ౧౦౯
పరమశివకళలంచు బల్కిరికొందరు
ముక్తికాంత యనుచు మొక్కిరికొంత
వెదకి కానలేక విసికిరికొందరు। యు। ౧౧౦
జపము తపము జేసి జడలు పెంచినా
జ్ఞాన[illegible]

చూడనలవిగాదు సుఖదుఃఖమును లేదు। య॥ ౧౧౧

జలధు లింకిపోయి జగములు గుల్లైనా
ఒడిగుబోదు దాని జతనమేమొ
బ్రతుకు చావుల నెడి భ్రాంతులు లేనిది॥ య॥ ౧౧౨

నాలుగాశ్రమములు నాలుగు యోగముల్
నిర్మ జేసినట్టి నరుల కెల్ల
కలమిడదు వాటి నమ్మరు యాచలులు॥ య॥ ౧౧౩

కారణంబు శివుడు కార్యంబు జీవుడు
కార్యకారణంబుc గాని ?యులు
గానలేరు జనులు ఘన గురుకృపచేత। య॥ ౧౧౪

పూర్ణబోధ కొఅడు పురుషుడు బహుజన్మ
ఘటన్యవశము చేత బుట్టవలయు
అట్లుగాక బోతె అతికష్ట సాధ్యంబు। య॥ ౧౧౫

శాధ లేని బోధ బ్రతికి మన్నాళ్లయి
భావ [illegible] భాగ్యశాలి
హరిహరాదులకును యధికుండు తానయా। య॥ ౧౧౬

జననమరణము నెడి జాడ్య[illegible]

మందుయింతకంటె మఱియులేదు
దిన్నవారికెల్ల దీరునురోగంబు ॥ గ । ౧౧౮
మ[illegible]రుండుయనెడి మంచివైద్యుని జేరి
పరమభక్తియనెడి పథ్యముండి
దీక్షయనెడిమందు దినవలెనుజనులు । యు॥
దినముదినము దీన్ని తిన్నవారికెల్ల
నొంటబట్టెరోగ మొదలగొట్టి
కపటజన్మవ్యాధి కనరాకజేయును క ౧౧౯
ఇట్టివరము గోప్య మెవ్వరెఱుంగరు
యెరిగినట్టివారు తిరిగిరారు
తిరిగిరానిమరుగు దెలియుటకష్టంబు। యు॥ ౧౨౦
మంగళంబుమీకు మద్గురుచంద్రమా
మంగళంబు మీకు [illegible]హిమప్రకాశ
మంగళంబుజేసి మరిమరిమ్రొక్కెద।స॥ ౧౨౧
అవనినాశవిత్వ మాచంద్రతారార్క-
ముగువిధంబు గాను నార్యమీకు
ప్రణంబుజేసి యూసంత మొందితి।స॥ ౧౨౨

ధరణిజనులుదీని ధర్మంబు దెలిసితే
పరమసౌఖ్యమైన పదవిగల్గి
సుతులుసతులు సిరిని శోభిల్లుచుందురు యు॥ ౧౨౩
అరయకలియుగమున నాకులవారింట
జనన మొందిగురుని పంచజేరి
పరమయో ంతిగిప్రబలితినీరీతి॥స౹ ౧౨౪
కనులపంచగా యు కలిమాంయ వదలెను
మోక్షభ్రాంతిబోరు మోదమాయె
గురుతులేని బయలుగొనుట ప్రాప్తంబాయె॥స౹ ౧౨౫

శ్రీమదనంత సనాతన అచలబోధ సిద్ధాంత సద్గురు
దత్తాత్రేయ పరంపరాచార్యులైన ఆకుల
గురుమూర్తి- యోగీంద్ర విరచితంబునగు
నీయాంత్మలింగ శతకంబునందు
స ర్వం బు ను
సంపూర్ణము.



శ్రీ రామానుజ విలాస ముద్రాక్షరశాల విజయనగరం

—: ప్రకటన :—

శ్రీ రామానుజ విలాస ముద్రాక్షరశాల,

మా అచ్చాఫీసునందు అన్నిరకముల అచ్చు, రూలింగు అండు బైండింగు పనులు సాధారణమగు వెలలకు చేసి, చెప్పిన టైముప్రకారము పనిచేసి యిచ్చెదము.

ఇట్లు,

బి. సంజీవిరావు అండు సన్సు,

బుక్కు సెల్లర్సు అండు స్టేషనర్సు

విజయనగరం.

[illegible]

13413